రైతు భరోసా.. అన్నదాతల తికమక

• భూమి ఎక్కువ.. ఖాతాల్లో జమ తక్కువ



కథలాపూర్‌లో రైతు వేదికలో రైతుల భూముల వివరాలు సేకరిస్తున్న అధికారులు(ఫైల్)

కథలాపూర్: ప్రభుత్వం రైతు భరోసా నగదు మొదట మండలానికో గ్రామం ఎంపిక చేసి అర్హులైన రైతులకు రూ.6వేల సాయమందించింది. రెండో విడతలో ఎకరం లోపు, మూడో విడతలో రెండెకరాల్లోపు, నాలుగో విడతలో మూడెకరాల విస్తీర్ణం వరకు రైతు భరోసా నగదును ఖాతాల్లో జమ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం భిన్న పరిస్థితులున్నాయి. కథలాపూర్ మండలంలో పలువురి రైతులకు నిర్దేశితం కంటే తక్కువ భూమి ఉన్నా డబ్బులు జమ కాలేదు. మరికొందరికి రెండెకరాల భూమి ఉంటే ఎకరం భూమికి డబ్బులు ఖాతాల్లో జమయ్యాయి. ఈ విషయంపై రైతులు అధికారులను సంప్రదిస్తే ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోందని చెబుతున్నారని వాపోతున్నారు.

13,857 మంది అర్హులు

కథలాపూర్ మండలంలో 19 గ్రామాలుండగా.. 13,857 మంది రైతులను నిబంధనల ప్రకారం రైతు భరోసా పథకానికి అర్హులుగా అధికారులు గుర్తించారు. వీరికి రైతు భరోసా నిధులు రూ.15.70కోట్లు అవసరమని రికార్డుల్లో ఉంది. మండలంలో మూడెకరాల విస్తీర్ణం వరకున్న భూములకు రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో సుమారు రూ.3.70కోట్లు వచ్చాయని సమాచారం. క్షేత్రస్థాయిలో మాత్రం రైతుల పరిస్థితి వేరేలా ఉంది. ప్రభుత్వ ప్రకటన ప్రకారం మూడెకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలైనట్లు ఉండగా.. కనీసం అరెకరం భూమికి నగదు జమ కాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే తమ వద్ద సమాచారం లేదని చెబుతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు చొరవ చూపి రైతు భరోసా నిధులు ప్రభుత్వ ప్రకటన ప్రకారం రైతుల ఖాతాల్లో జమయ్యేలా చూడాలని కోరుతున్నారు.

ఎకరానికి మాత్రమే..



గ్రామ శివారులో రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇటీవల రైతు భరోసా నిధులు ఖాతాలో ప్రభుత్వం జమ చేయగా.. ఎకరం భూమికి సంబంధించిన డబ్బులు జమయ్యాయి. అధికారులనడిగితే సరైన సమాచారం లేదంటున్నారు. రైతులను తికమక పెడుతున్నారు. ఇది సరికాదు. భూమి మొత్తానికి భరోసా ఇవ్వాలి.

– మిట్టపెల్లి తిరుపతిరెడ్డి, రైతు, భూషణరావుపేట

ప్రభుత్వం నుంచి రాగానే..



పలువురు రైతులు రైతు భరోసా నిధులు తక్కువగా వచ్చాయని ఫిర్యాదులు చేస్తున్నారు. ఆన్‌లైన్ స్టేటస్‌లో చూస్తే ప్రాసెసింగ్ అని చూపిస్తోంది. ప్రభుత్వం నుంచి నిధులు రాగానే వారికి రైతు భరోసా డబ్బులు ఖాతాలో జమవుతాయి.

– యోగితా, మండల వ్యవసాయ అధికారి, కథలాపూర్

క్లుప్తంగా

క్రీడలతో స్నేహ సంబంధాలు



మాట్లాడుతున్న దావ వసంత

రాయికల్: క్రీడలతో యువకుల్లో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. గురువారం అల్లీపూర్ గ్రామంలో క్రికెట్ పోటీలను వీక్షించారు. బర్కం మల్లేశ్‌యాదవ్, రాజలింగం, స్పందన, రత్నాకర్‌రావు, వెంకటేశ్, మహేశ్, ప్రశాంత్, రాజిరెడ్డి, వేణు, ప్రవీణ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై అనిల్

ఇబ్రహీంపట్నం: సిద్దిపేట నుంచి బతుకుదెరువు కోసం వచ్చి వేములకుర్తి గ్రామంలో కోళ్లఫారంలో పని చేస్తున్న మహ్మద్ అక్తర్ గత నెల 19న తన సెల్‌ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే సీఈఐఆర్‌లో వివరాలను నమోదు చేశారు. ఫోన్‌ను ట్రేస్ అవుట్ చేసి ఎస్సై అనిల్ గురువారం మహ్మద్ అక్తర్‌కు అప్పగించారు.

విధుల్లో నిర్లక్ష్యం వద్దు

కోరుట్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని కోరుట్ల సెగ్మెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం రాత్రి విలేకరులతో మాట్లాడారు.

కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి: ఎల్లాపూర్‌లో దళిత హక్కుల పోరాట సమితి కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా మోదుంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా మచ్చ అంజయ్య, ఉపాధ్యక్షులుగా మోదుంపల్లి లక్ష్మణ్, ఎండపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శిగా మహంకాలి కిరణ్, మోదుంపల్లి నర్సయ్య, కోశాధికారిగా ఆరెల్లి కనకయ్య ఎన్నికయ్యారు.

కంటి వైద్యశిబిరానికి స్పందన

ధర్మపురి: ధర్మపురిలోని బ్రాహ్మణ సంఘం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ధర్మపురి మండల లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన 85 మందిలో కంటిలో శుక్లాలు, ఇతర లోపాలున్న వారిని గుర్తించి 51 మందిని ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి ఆస్పత్రికి తరలించారు. విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాపర్తి నర్సయ్య, స్తంభంకాడి రమేశ్, జోనల్ చైర్మన్ ఇందారపు రామకృష్ణ, డీసీలు మామిడాల రవీందర్, సజ్జారావ్, పిన్న శ్రీనివాస్, రంగ హరినాథ్ తదితరులున్నారు.

రేపటి నుంచి శిక్షణ తరగతులు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కథలాపూర్: తక్కళ్లపెల్లి గ్రామంలో సమతా సైనిక్ దళ్ శిక్షణ తరగతుల వాల్ పోస్టర్‌ను ప్రతినిధులు గురువారం ఆవిష్కరించారు. ఈనెల 8, 9ల్లో కోరుట్లలోని రారాజు ఫంక్షన్ హాల్‌లో సమతా సైనిక్ దళ్ శిక్షణ తరగతులుంటాయన్నారు. సభ్యులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోట శంకర్, మండల ప్రతినిధులు భూపెల్లి సంజీవ్, కోట లక్ష్మినర్సయ్య, సాయాబ్, వెంకయ్య, నవీన్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల అధికారులకు షోకాజ్ నోటీసులు

జగిత్యాల: జిల్లాలోని ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో ఉన్న 10 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 10 మంది డిపార్ట్‌మెంట్ అధికారులకు ఉన్నతాధికారులు గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇంటర్ ప్రశ్నపత్రాలను పోస్టాఫీసుల నుంచి త్రీవీలర్ వాహనంలో తీసుకెళ్లడంపై నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. నోటీసులను ఉపసంహరించుకోవాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో రాష్ట్ర కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వారికి వినతిపత్రం అందించినట్లు జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, అత్తిలి శ్రీనివాస్ తెలిపారు. ఫోర్‌వీలర్ వాహనానికి రూ.188 మాత్రమే చెల్లిస్తున్నారని, అయితే దానికి రూ.వెయ్యి తీసుకుంటున్నారని తెలిపారు. దీంతో ఆటోలో పేపర్లను తీసుకెళ్లామని వివరించారు.



జగిత్యాలటౌన్: మిఠాయిలు పంపిణీ చేస్తున్న నాయకులు



రాయికల్‌లో స్వీట్లు పంచుతున్న బీజేపీ నాయకులు

బీజేపీ సంబరాలు

జగిత్యాలటౌన్: ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడంతో శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. గురువారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశాయి. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, నాయకులు నలువాల తిరుపతి, కస్తూరి సత్యం, రెంటం జగదీశ్, ఆముద రాజు, జుంబర్తి దివాకర్, చెన్నాడి మధురిమ, ఓరుగంటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలవడంతో గురువారం పట్టణంలో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నాయకులు ఆకుల మహేశ్, బోడుగల్ శ్రీకాంత్‌రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్, శ్రీనివాస్, మచ్చ నారాయణ, రవి, కిరణ్, సామల సతీశ్, సురేందర్, అశన్న, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: బీజేపీ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, బొబ్బిలి వెంకటస్వామి, బొట్ల ప్రసాద్, కెల్లేటి రమేశ్ పాల్గొన్నారు.

మేడిపల్లి: మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. క్యాతం దశరథరెడ్డి, ముంజ శ్రీనివాస్, తొగరి లక్ష్మిపతి, చంద రమేశ్, గోస్కీ మధు, కొప్పెరా లింగారెడ్డి, జలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కొత్త బస్టాండ్ వద్ద బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి, నాయకులు రణధీర్, వెంకటేశ్, శ్రీధర్‌రెడ్డి, శేఖర్, మహేందర్, రాజరెడ్డి, నరేందర్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ వద్ద టపాసులు కాల్చారు. బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, తుమ్మనపెల్లి మహేశ్, బత్తిని నవీన్‌గౌడ్, కోరుట్ల రాజేశ్, కథలాపూర్ మహేశ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైభారత్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

జగిత్యాల: యువత భారతదేశాన్ని అగ్రగామిలో ఉంచడానికి వారి సూచనల కోసం కేంద్ర ప్రభుత్వం వికాస యువ పార్లమెంట్ కార్యక్రమం ఏర్పాటు చేసిందని అదనపు కలెక్టర్ లత అన్నారు. గురువారం యువ పార్లమెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జగిత్యాల ఎస్‌కేఎన్ఆర్ కళాశాలను నోడల్ కేంద్రంగా ఏర్పాటు చేశారని, ప్రతి విద్యార్థి వన్ నేషన్.. వన్ ఎలక్షన్ అనే అంశంపై మైభారత్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, దీనిపై ఒక నిమిషం వీడిది గల వీడియో రికార్డును పంపించాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జాతీయ, రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశముంటుందన్నారు. ప్రిన్సిపాల్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రాజు, సాయిమధుకర్ ఉన్నారు.

కోరుట్ల ఇన్‌చార్జి కమిషనర్‌గా రామకృష్ణ



రామకృష్ణకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఉద్యోగులు

కోరుట్ల: కోరుట్ల మున్సిపల్ ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ ఉద్యోగులు పుష్పగుచ్ఛమిచ్చారు.

ఇన్‌చార్జి కమిషనర్‌కు సన్మానం

కోరుట్ల రూరల్: కోరుట్ల ఇన్‌చార్జి కమిషనర్‌గా నియమితులైన ఎంపీడీవో రామకృష్ణను పలువురు మండల నాయకులు గురువారం శాలువాతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు మారు భూమారెడ్డి తదితరులున్నారు.

నిధులు మంజూరు

కథలాపూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపాధిహామీ పథకం నిధులు రూ.1.23కోట్లు మంజూరైనట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు గురువారం తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను 19 పనులుగా విభజించి ఈ నిధులు కేటాయించారన్నారు.



బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న యాదవ సంఘం సభ్యులు, మహిళలు

పోచమ్మ తల్లికి బోనాలు

మల్లాపూర్: మండల కేంద్రంలో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలతో గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంగ గంగరాజం, సభ్యులు పాల్గొన్నారు.





పల్లె ప్రకృతి వనం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకం, పల్లె ప్రకృతి వనంలో కనిపించని చెట్లు, మొక్కలు

కానరాని పల్లె ప్రకృతి వనం

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. కొన్ని గ్రామాల్లో రెవెన్యూ భూములు అందుబాటులో లేక అటవీ శాఖ భూముల్లో 10 గుంటల నుంచి రెండెకరాల వరకు భూమిని సేకరించి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. ఇందులో వివిధ పూలు, నీడనిచ్చే, పండ్ల మొక్కలను సైతం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీల పర్యవేక్షణలో వీటి నిర్వాహణ జరుగుతుండేది. ఒడ్డెరకాలనీ గ్రామ శివారుల్లో అటవీ ప్రాంతాన్ని ఆనుకొని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి విడుదలైన రూ.4లక్షలతో 2022లో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. పల్లె ప్రకృతి వనం చుట్టు ఎలాంటి కంచె నిర్మాణం చేపట్టకపోవడం, నిర్వహణ లోపించడంతో మొక్కలు ఎండిపోయి, అక్కడో మొక్క, ఇక్కడో మొక్క అన్న రీతిలో ప్రస్తుతం ప్రకృతి వనం ఉంది. వనం లేక కేవలం భూమి మాత్రం మిగిలి బోసిపోయింది. చాలా మొక్కలు, ఏపుగా పెరిగిన చెట్లను పశువులు, మేకలు, గొర్రెలు మేయడంతో పల్లె ప్రకృతి వనం రూపు మారిపోయింది.



రాయికల్: మూటపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలాంటి రక్షణ కవచం లేకపోవడంతో విద్యార్థులు, గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి రక్షణ కవచం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేశం, ఒడ్డెలింగాపూర్ ట్రాన్స్‌కో ఏఈ, సెల్ నం.: 9440851083

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం



మల్లాపూర్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు

మల్లాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తెలుగు, సంస్కృతం పరీక్షకు 198 మంది విద్యార్థులకు గాను 196 మంది హాజరైనట్లు పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి బండి సత్యనారాయణ, శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 230 మందికి గాను 226 మంది పరీక్ష రాసినట్లు ప్రిన్సిపాల్ సంజీవ్ తెలిపారు.

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సారంగాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 66 మంది విద్యార్థులకు 66 మంది హాజరయ్యారు. బీర్‌పూర్ జూనియర్ కళాశాలలో 92 మందికి 91 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. బీర్‌పూర్ కేంద్రాన్ని తహసీల్దార్ ముంతాజుద్దీన్ సందర్శించారు.

జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

జగిత్యాలక్రైం: శాంతిభద్రతల నేపథ్యంలో జిల్లాలో ఈనెల 31 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.



కొలతలు సేకరిస్తున్న మైనింగ్ అధికారులు

మొరం తవ్వకాలు పరిశీలన

కోరుట్ల రూరల్: అయిలాపూర్ శివారులోని మామిడి గుట్ట, యెఖీన్‌పూర్ శివారులోని సర్వే నంబర్ 431లో గల గుట్ట వద్ద చేపట్టిన మొరం తవ్వకాలను మైనింగ్ ఏడీ జయరాంసింగ్ ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. 15 రోజుల క్రితం కలెక్టర్ బి.సత్యప్రసాద్ గుట్ట పరిశీలన సందర్భంగా అక్రమ తవ్వకాలు నిర్వహించే జేసీబీని సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఎంతమేరకు అక్రమ తవ్వకాలు జరిపారో పరిశీలించి జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో గుట్ట ప్రాంతాల్లో ఇప్పటివరకు అక్రమంగా నిర్వహించిన తవ్వకాలను మైనింగ్ అధికారులు కొలతలు తీసుకున్నారు. తహసీల్దార్ ఇట్యాల కిషన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వై.రాజేందర్‌రావు, మైనింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలందరికీ పని కల్పించాలి



బతికపల్లిలో మస్టర్ పరిశీలిస్తున్న డీఆర్డీవో రఘువరన్

పెగడపల్లి: వేసవికాలంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకీ పని కల్పించాలని డీఆర్డీవో రఘువరణ్ అన్నారు. బతికపల్లిలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను గురువారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. కూలీల హాజరు రిజిస్టర్, మస్టర్లు, కొలతలు తనిఖీ చేశారు. కూలి గిట్టుబాటుపై అడిగి తెలుసుకున్నారు. వన నర్సరీని సందర్శించారు. ప్రతి మొక్కనూ బతికించాలని, ఎండ నుంచి రక్షణకు షేడ్‌నెట్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏపీవో అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నిఖిల్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మహేశ్వరి పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి వేతనాలివ్వాలి



వినతిపత్రం అందిస్తున్న మల్లేశం

జగిత్యాలరూరల్: గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులకు వేతనాలను బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పులి మల్లేశం అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాల తరహాలో ప్రతినెలా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి 1 నుంచి వేతనాలు చెల్లించేలా.. వేతనాలు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ట్రెజరీలో నిలిచిన బకాయిలు విడుదల చేయించాలన్నారు. నాయకులు పోతుగంటి లచ్చయ్య, వంగ రాజేశం, బేతి లచ్చయ్య, బోనగిరి గంగయ్య, బోర్ర లక్ష్మి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

జగిత్యాలక్రైం: పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమర్థవంతమైన సేవలు అందించాలని ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశించారు. గురువారం కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాల్లో సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.